క్లుప్తంగా

ఎస్టీయూతోనే సమస్యల పరిష్కారం



రాజు, అధ్యక్షుడు
రాజుకుమార్, ప్రధాన కార్యదర్శి

ఎస్ఎస్ తాడ్వాయి: స్టేట్ టీచర్ యూనియన్ (ఎస్టీయూ) సంఘం ద్వారానే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల నిర్వాహకుడు గోవిందరావుపేట మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో తాడ్వాయి మండలశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కందిక రాజు, ప్రధాన కార్యదర్శిగా రసపుత్ రాజుకుమార్, మహిళ అధ్యక్షురాలుగా సుమలతదేవిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్టీయూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఉద్యోగ భద్రత, ప్రమోషన్లు, సర్వీసు బెనిఫిట్ల కోసం కృషి చేస్తుందన్నారు. ఎస్టీయూ సంఘం బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోలం కృష్ణయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్, జిల్లా కౌన్సిలర్ జన్ను శ్యామ్సన్ పాల్గొన్నారు.

చేయూత



ములుగు రూరల్: మండలంలోని జంగాపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని సర్వర్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు తస్లీమామహ్మద్ శుక్రవారం పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. ఆమె వెంట సభ్యులు ఉన్నారు.

పశు వైద్యశిబిరం



మంగపేట: మండలంలోని తిమ్మంపేటలో పశువైద్య శిబిరం కొనసాగుతుంది. మండలంలోని తిమ్మంపేటలో మూడో రోజు శుక్రవారం 115 గేదెలు, ఆవులకు గాలికుంటు నివారణ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు జేవీఓ రజిత తెలిపారు.

రైతులకు అవగాహన



కాటారం: మండలంలోని పత్తి పంట సాగు చేస్తున్న రైతులకు కపాస్ కిసాన్ యాప్‌పై శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని బొప్పారం, పోతుల్వాయి, ఒడిపిలవంచ, ఆదివారంపేట, గోపాలపూర్ గ్రామాల్లో అవగాహన కల్పించారు. పత్తి విక్రయించే రైతులు ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుందని ఏఓ పూర్ణిమ పేర్కొన్నారు. యాప్‌పై ఈ నెల 24 వరకు గ్రామాల్లో రైతులకు క్లస్టర్ల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఏఓ తెలిపారు.

స్వచ్ఛ భారత్‌లో భాగస్వాములు కావాలి

టేకుమట్ల: స్వచ్ఛ భారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీడబ్ల్యూసీ గోదావరి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని అంకుషాపూర్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో, గ్రామ శివారులో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014 నుంచి స్వచ్ఛ భారత్ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. వరంగల్ సబ్ డివిజన్ ఇంజనీర్‌చైతన్య జూనియర్ ఇంజనీర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం కేబినేట్ సమావేశంలో తీసుకొన్న కీలక నిర్ణయంపై ముగ్గురు పిల్లలు ఉంటే ఎన్నికలలో పోటీ చేయరాదనే జీఓను రద్దు చేసినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కేంద్రంలో నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మండల నాయకుల సిరిపురం కుమారస్వామి, దొడ్డి కిష్టయ్య, గడ్డం కొరయ్య, సాంబశివుడు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్లకు మహర్దశ ఎప్పుడో?


శివాలయం వీధిలో గుంతలమయంగా ఉన్న మట్టి రోడ్డు


రంగరాజపురం స్కూల్ సమీపంలో..

- వర్షాలకు కొట్టుకుపోయి ఏర్పడిన గుంతలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని పలు కాలనీల్లో మట్టి రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మట్టి రోడ్ల నంచి విముక్తి ఎప్పుడు కలుగుతుందని గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు. మండల కేంద్రంలోనే ఈ దుస్థితి ఉంటే గ్రామాల పరిస్థితి ఏంటి అని ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రంలోని శివాపురం, జక్కులవారివీధితో పాటు పలు కాలనీల్లో మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. మండలంలో కురిసిన భారీ వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు పడి మరింత అధ్వానంగా మారాయి. దీంతో రాత్రి సమయాల్లో ఈ దారులపై ప్రయాణం చేయాలంటే కాలనీవాసులు భయందోళనలకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, వృద్ధులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారు. వివిధ పనులపై బయటకు వెళ్లే సమయంలో జారి కింద పడి గాయాలైన సంఘటనలు ఎన్నో చోటుచేసుకుంటున్నాయి.

హామీలకే పరిమితం..

రోడ్డు గుంతలు పడి ఇబ్బందులు పడుతున్నామని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు మాత్రం రోడ్డుకు త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చి మర్చిపోతున్నారని తెలిపారు.

బయటకు వెళ్లాలంటే భయం



మట్టి రోడ్లపై బయటకు వెళ్లాలంటేనే భయంగా ఉంది. మండలంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్లు అన్ని అధ్వానంగా తయారయ్యాయి. దీంతో ద్విచక్రవానాలపై కూడా వెళ్లలేని పరిస్థితి. అధికారులు స్పందించి రోడ్డు వేయించాలి.
–నవీన్, వెంకటాపురం(కె)

ఇబ్బందులు పడుతున్నాం..



మట్టి రోడ్డుతో కాలనీవాసులందరం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రోడ్లపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. ద్విచక్రవాహనాలపై ప్రయాణించే సమయంలో జారీ పడుతున్నాం. మండల అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తెలిపిన ఫలితం లేదు. జిల్లా అధికారులు స్పందించి సీసీ రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలి.
– అఖిల్, వెంకటాపురం(కె)

జస్టిస్ గవాయ్‌పై దాడికి యత్నం సరికాదు


వాజేడు: నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఏటూరునాగారం: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస గవాయపై దాడికి యత్నించడం సరికాదని, హేయనీయమైన చర్య అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వేంపల్లి జాషువా, దివ్యాంగుల పోరాట సమితి గార మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ జగదీశ్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి రాజ్యాంగంపై జరిగినట్లే అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ఎల్లయ్య, ప్రకాశ్, సంతోష్, సాగర్, అక్షయ్‌సాయి, నర్సింగరావు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

వాజేడు: తహసీల్దార్ కార్యాలయం ఎదుట వెంకటాపురం(కె), వాజేడు మండలాల ఎమ్మార్పీస్ ఇన్‌చార్జ్ వావిలాల స్వామి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వావిలాల స్వామి మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ లాయర్ల మాటలు వింటున్న సందర్భంలో రాకేశ్ కిషోర్ అనే వ్యక్తి షూ విసిరి దాడికి యత్నిచడాన్ని ఖండించారు. తహసీల్దార్ కార్యాలయంలోని ఆర్ఐ కుమారస్వామికి వినతిపత్రం ఇచ్చారు. ఆదినారాయణ, వెంకటయ్య, మహేష్, స్వామి , నరేష్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

వాజేడు: మండలంలోని రైతులు పంటల వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ముంజ మహేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025–26 ఖరీఫ్ సంవత్సరానికి గాను ఈ నమోదు తప్పనిసరి అని వెల్లడించారు. ఇప్పటికే నమోదు చేసుకున్న రైతుల వివరాలను గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వారీగా ఉంచామని తెలిపారు. ఏదైన తప్పుగా నమోదైతే ఆ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి వద్దకు వెళ్లి సరి చేయించుకోవాలని కోరారు. ఈ అవకాశం ఈ నెల 25 వరకు ఉన్నట్లు ఏఓ ముంజ మహేశ్ చెప్పారు.

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

- ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ శ్రీనివాస్


సమావేశంలో మాట్లాడుతున్న పూనెం శ్రీనివాస్

ఏటూరునాగారం: లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బక శ్రావణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పూనెం శ్రీనివాస్ మాట్లాడుతూ.. లంబాడీలను తొలగించడానికి అవకాశాలు ఉన్నాయని, లంబాడీల తొలగింపు ధ్యేయంగా అందరు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 3న ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయాలని అన్నారు. ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొర్స నర్సింహమూర్తి, గొప్ప వీరయ్య, పూనమ్ రామచందర్, మడి సాయిబాబా, కల్తి కుమారస్వామి, వాసం నాగరాజు, పొడెం బాబు, పొదెం కృష్ణప్రసాద్, చందా మహేష్, కాపుల సమ్మయ్య పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- వైద్యాధికారి యోషిత


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి యోషిత

వాజేడు: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాతా శిశు సంరక్షణ వైద్యాధికారిని యోషిత అన్నారు. మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం వెద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రోగులను, గర్భిణులను పరీక్షించి మందులను ఇవ్వడంతో పాటు పలు ఆరోగ్య సూత్రాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలానుగుణంగా కొన్ని వ్యాధులు వస్తాయని అవి రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి

- ఇన్‌చార్జ్ ఎంఈఓ గడ్డి శ్రీనివాస్


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎంఈఓ శ్రీనివాస్

ఎస్ఎస్‌తాడ్వాయి: పాఠశాలలను పరిశుభ్రతగా ఉంచాల్సిన బాధ్యత స్కావెంజర్లపై ఉందని మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ గడ్డి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరానగర్ జెడ్పీ పాఠశాలలో మండలంలోని పాఠశాలల్లో పని చేస్తున్న స్కావెంజర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణం సృష్టించడంలో స్కావెంజర్ల పాత్ర కీలకమన్నారు. పాఠశాలల పరిశుభ్రత, మొక్కలు పెంపకం, మరుగుదొడ్లు, మూత్రశాలల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇందిరాగనర్ కాంప్లెక్స్ హెచ్ఎం రేణుక, రిసోర్స్ పర్సన్ సురేందర్, ఎంఎస్ కోఆర్డినేటర్ నీలంబాబు, సీఆర్పీలు రవికుమార్, కల్యాణి పాల్గొన్నారు.

చదువుతోనే పేదరిక నిర్మూలన

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రేణుక

ఏటూరునాగారం: చదువుతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని ప్రిన్సిపాల్ రేణుక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో అతర్జాతీయ పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించి ఉద్యోగం, ఉపాధి వైపు వెళ్లే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్, నవీన్, వెంకటయ్య, జ్యోతి, ఫాతిమా, సంపత్, జీవవేణి, రమేష్, రాజశేఖర్, శ్రీధర్, భావన, భారతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కోటగుళ్లకు కాకతీయుల నాటి వైభవం తెస్తాం..

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం: కోటగుళ్లకు కాకతీయుల నాటి వైభవం తెస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రాష్ట్ర పురావస్తు మ్యూజియంల శాఖ డైరెక్టర్ అర్జున్‌రావు లతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల సముదాయం పునరుద్ధరించి పూర్వ వైభవాన్ని తెచ్చి భావితరాలకు అందిస్తామన్నారు. ప్రస్తుతం ఈ గుడిల అభివృద్ధికి రూ.55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఇంకా రూ.25 కోట్లు అవసరం ఉన్నాయని డీపీఆర్ తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. నియోజకవర్గంలోని పాండవుల గుట్టలు, కోడవటంచ, బుగులోని వెంకటేశ్వర స్వామి క్షేత్రాలు, మైలారం గుట్టలకు నిధులు మంజూరు చేయించనున్నట్లు పేర్కొన్నారు. పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు నియోజకవర్గంలో అన్ని దేవాలయాల అభివృద్ధి చేస్తామన్నారు. నర్సింగ్‌నాయక్, నాగరాజు అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

రేగొండ: మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో రూ.10 లక్షల నిధులతో పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోచమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు సంపత్‌రావు, పున్నం రవి ఉన్నారు.

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా వైద్యాధికారి గోపాల్‌రావు


ఏటూరునాగారం: సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న ఈఎంటీ రాజ్‌కుమార్


ములుగు రూరల్: సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న జిల్లా వైద్యాధికారి గోపాల్‌రావు


వెంకటాపురం(కె)లో..

ములుగు రూరల్: సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఇంచర్లలోని సీఆర్‌పీఎఫ్ 39 బెటాలియన్ క్యాంపులో వైద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక ఒత్తిడితో రక్త ప్రవాహం ఆగి గుండె కొట్టుకోవడం ఆగిపోతుందని అన్నారు. సీపీఆర్ చేయడంతో పునర్జీవం పోయవచ్చని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్, 39 బెటాలియన్ సీపీఆర్ ఎస్ఎంఓ తారాకేశ్వరి, డెమో సంపత్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్మదబాయి, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సీపీఆర్‌పై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి భాస్కర్ విద్యార్థులకు సీపీఆర్ ఎలా చేయాలనే విషయాలను వివరించారు. కోటిరెడ్డి, స్వప్న, భారతమ్మ, రాఘవులు తదితరులు ఉన్నారు.

ప్రథమ చికిత్సలు అందించాలి

ఏటూరునాగారం: ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో మానసిక ఒత్తిడిలు, ఆహార సమతుల్యత వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, గుండె నొప్పి గుర్తించి ప్రథమ చికిత్స అందించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు సీపీఆర్‌పై 108 సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుల్లో ఒత్తిడి గురికాకుండా ఇష్టంతో చదువాలన్నారు. అనంతరం 108 ఈఎంటీ పర్వతాల రాజ్‌కుమార్ పిల్లలకు సీపీఆర్ ఎలా చేయాలని చేసి చూపించారు. సనత్‌కుమార్, శ్రీధర్, ప్రభాకర్, అమర్‌సింగ్, అనిల్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

టేకుకలప స్వాధీనం


అటవీశాఖ కార్యాలయానికి తరలించిన కలప ట్రాక్టర్

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర పంచాయతీ ఎస్సీ కాలనీ అటవీ ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. అటవీశాఖ అధికారి వంశీకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎదిర గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా టేకు కలపను గురువారం రాత్రి తరలిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ట్రాక్టర్ సాయంతో 11 టేకు దిమ్మలను తరలిస్తుండగా అధికారులు అడ్డుకున్నారు. అడ్డుకున్నారని తెలపారు. అధికారులను గమనించిన కలప దొంగలు ట్రాక్టర్‌ను వదిలి పెట్టి పరారయ్యారు. కాగా, ట్రాక్టర్‌ను స్వాధినం చేసుకోని వెంకటాపురం అటవీశాఖ కార్యాయలయానికి తరలించారు. పట్టుకున్న టేకు కలప విలువ సుమారు నాలుగు రూ.లక్షలు ఉంటుందని తెలిపారు.

బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బీజేపీ

- సీపీఎం జిల్లా కార్యదర్శి సాంబశివ


మాట్లాడుతున్న సాంబశివ

ములుగు రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేది బీజేపీ ప్రభుత్వమని సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే చట్టం చేయకుండా బీసీలకు అన్యాయం చేసిందని అన్నారు. నేటి బందుకు సీపీఎం పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రత్నం రాజేందర్, గఫూర్, ప్రవీణ్, రవిగౌడ్, రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ బంద్‌కు తరలిరావాలి

ఏటూరునాగారం: బీసీ బంద్‌కు ప్రతి ఒక్కరూ తరలిరావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేయాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు బీసీ బంద్‌కు మద్దతు ఇవ్వాలని అన్నారు. నాయకులు, కార్యకర్తలు ఉద్యమించాలని కోరారు.

విజయవంతం చేయాలి

వెంకటాపురం(కె): ఈ నెల 18న చేపట్టిన బీసీ బంద్‌ను విజయవతం చేయాలని మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కన్వీనర్ వెంకటేశ్వర్లు, వాడ బలిజ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్రా దామోదర్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, వాణిజ్య వ్యాపార సంస్థలు సహకరించాలని కోరారు.

వాజేడు: బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు జిల్లా యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నలగాసి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. యాదవ కులస్తులు అందరు బీసీ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

మల్హర్: భూ సమస్యల పరిష్కారానికి దళారులను ఆశ్రయించి మోసపోవద్దని తహసీల్దార్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెండింగ్ భూ సమస్యలకు సంబంధించిన పత్రాలతో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌ను నేరగా కలిసి సమస్యలను విన్నవించుకోవచ్చని చెప్పారు. రికార్డుల పరిశీలన అనంతరం అర్హులైన రైతులకు పట్టాలివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఇంటింటికీ బాకీకార్డుల పంపిణీ


బాకీకార్డులు అందజేస్తున్న నాయకులు

టేకుమట్ల: మండలంలోని రామకిష్టాపూర్(వి)లో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అచ్చె లచ్చన్న, మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేజిక్కించుకుందని మండిపడ్డారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలకిచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలుపర్చాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బందెల నరేష్, ఆది రఘు, ఆకునూరి తిరుపతి ఉన్నారు.